ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

- జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- పలు మండలాల్లో కొనసాగిన మండలస్థాయి టీఎల్‌ఎం మేళా


బోర్గాం(కె) ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

మాక్లూర్: ప్రత్యేక పరికరాలతో విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధించటం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. మండలంలోని బోర్గాం (కె) ప్రభుత్వపాఠశాలలో బుధవారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం) మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోధన కోసం ప్రత్యేక పరికరాలను రూపొందించటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ పద్ధతి జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని డీఈవోకు సూచించారు. డీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకుండా పరికరాలతో బోధన చేయాలన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, కార్పొరేటర్ రాజాసింగ్, ఎంపీడీవో క్రాంతి, పీఆర్టీయూ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలకేంద్రంలో..

రుద్రూర్: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళాకు జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ నరోజి గంగారాం, సర్పంచ్ చంద్రశేఖర్‌తో కలిసి ఆయన మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకించారు. ఎంఈవో శాంతకుమారి, మండల నోడల్ అధికారి రాజ్ మంజూష తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ మోడల్ స్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయులు బోధనోపకరణాల మేళా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ హాజరై, మాట్లాడారు. బోధనోపకరణాలతో విద్యార్థులకు పాఠాలు ఎల్లకాలం గుర్తుండి పోతాయన్నారు. ఎంఈవో రాజ గంగారం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిపేట్ మండలకేంద్రంలో..

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండలస్థాయి టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం) మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా పుస్తకాలను ఉపయోగించకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పొద్దుటూరి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నందిపేట . ఈ కార్యక్రమంలో సర్పంచు సంబారు వాణి, ఎంపీటీసీ అరుణచౌహాన్, నోడల్ అధికారి ద్రుపద్‌కుమార్, పీఆర్‌టీయు అధ్యక్షులు కిషన్, నరేష్, రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పొద్దుటూరి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.


రుద్రూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో గోవింద్


పెర్కిట్‌లో మేళాను ప్రారంభిస్తున్న పండిత్ వినీత


నందిపేటలో బోధనోపకరణాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

క్లుప్తంగా

పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలి



రుద్రూర్: ఇంటి పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందిని జెడ్పీ సీఈవో గోవింద్ ఆదేశించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకృతి వనం నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. మండల అభివృద్ధి అధికారి బాల గంగాధర్, ఎంపీవో సాయిలు, జీపీ కార్యదర్శి విఠల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

హరితహారం పనుల పరిశీలన



మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్ గండి నుండి రాంచంద్రపల్లి వరకు 63వ జాతీయ రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు, శానిటేషన్ పనులను బుధవారం డీపీవో జయసుధ పరిశీలించారు. అలాగే మొక్కలకు నీరు పోశారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఎంపీవో శ్రీనివాస్‌ను ఆదేశించారు. జీపీ కార్యదర్శులు కూడ రోజువారి పర్యవేక్షణ చేయాలన్నారు.

ఘనంగా ఎంఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం



నవీపేట: మండల కేంద్రంలో బుధవారం మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పీ) ఆవిర్భావ వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బోధన్ నియోజకవర్గ కన్వీనర్ మానికొల్ల గంగాధర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అధికారమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎంఎస్‌పీ మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పన్ను వసూలు



వేల్పూర్: వేల్పూర్ మండల గ్రామాలలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమం చురుకుగా కొనసాగుతోంది. జీపీ కార్యదర్శులు, కారోబార్‌లు, సిబ్బంది ప్రతిరోజు ఇంటిపన్ను వసూలులో నిమగ్నమయ్యారు. ఇంటిపన్ను వసూలుకు మూడు నెలలు మాత్రమే గడువు ఉండడంతో టార్గెట్ పూర్తి చేసే పనిలో సిబ్బంది ఉన్నారు. ఎంపీడీవో, ఎంపీఈవో నిత్యం జీపీ కార్యదర్శులను అడిగి పన్నులు ఎంత వసూలు అవుతున్నాయో తెలుసుకుంటున్నారు.

మినార్‌పల్లిలో వైద్య శిబిరం



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో బుధవారం నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామస్తులుకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

వడ్డెర వృత్తిదారులకు నిధులు కేటాయించాలి



నిజామాబాద్‌నాగారం: వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.3వేల కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టి సాయిలు అన్నారు. నాందేవ్‌వాడలోని ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం వడ్డెర వృత్తిదారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని వడ్డెరలకు ప్రమాద బీమా కల్పించలన్నారు. 50సంవత్సరాలు నిండిన వడ్డెరలకు రూ.3016 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పల్లపు వెంకటేష్, ఎల్లయ్య, కృష్ణ పాల్గొన్నారు.

18నుంచి కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం


మాట్లాడుతున్న మాక్లూర్ వైద్యాధికారి సరిత

మాక్లూర్: మండలంలో ఈనెల 18నుంచి కంటి వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి సరిత పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సహకరించాలన్నారు. శిబిరంలో కంటి అద్దాలను కూడ ఉచితంగా అందజేస్తామన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపీడీవో క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

వేల్పూర్: మండలంలోని లక్కోర ఉన్నత పాఠశాలలో బుధవారం యూపీఎస్సీ ఇంజినీరింగ్‌లో జాతీయస్థాయి 21వ ర్యాంకు సాధించిన నంబి మృదుపాణిని సన్మానించారు. సర్పంచ్ వంశీకృష్ణ, రిటైర్డు ఎంఈవో విద్యాసాగర్‌రెడ్డి, హెచ్‌ఎం లక్ష్మణ్, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతగా చేపట్టాలి


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పద్మాశరత్‌రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): మన ఊరు– మనబడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టి నిర్మాణ పనులను చైర్‌పర్సన్ తనిఖీ చేశారు. అలాగే శక్కర్‌నగర్ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పనులను ఇచ్చిన గడువులోగా, నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కమిషనర్ ఖమర్ అహ్మద్, డీఈ శివానందం, ఏఈలు శ్రీనివాస్, శివకృష్ణ, కౌన్సిలర్ అలీలు ఉన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులకు పోలీసుల సూచన
- బడుల్లో అవగాహన సదస్సుల ఏర్పాటు


మాక్లూర్‌లో మాట్లాడుతున్న ఎస్సై యాదగిరిగౌడ్

నందిపేట్(ఆర్మూర్): సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీసాయి జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై ఆరిఫోద్దీన్ మాట్లాడుతూ.. అపరితచ వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, బ్యాంక్ వివరాలు చెప్పవద్దన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ నాగసురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): రెంజల్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఎస్సై నారాయణసింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఫోన్‌లను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ బలరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రెంజల్‌లో మాట్లాడుతున్న పోలీసులు

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని అభంగపట్నం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్‌లో వివరాలను అడిగితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

వర్ని మండలంలో..

వర్ని: మండలంలోని కోటయ్య క్యాంపులోగల కేజీబీవీ పాఠశాలలో ఎస్ఐ అనిల్ రెడ్డి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే డయల్ 100కు కాల్ చేయాలన్నారు.


నందిపేటలో మాట్లాడుతున్న ఎస్సై ఆరిఫోద్దీన్

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్సై యాదగిరిగౌడ్ సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ఫోన్‌లో వీడియో గేమ్‌లకు దూరంగా ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి(బోధన్): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్సై ఇలియాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఫోన్‌లో గేమ్స్ ఎక్కువగా ఆడుతున్నారని, దీనివల్ల వారి సమయం వృధా కావడమే కాకుండా దురలవాట్లకు లోనవుతారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీ త్వరగా పూర్తి చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం వేసిన ఉద్యోగ నోటిఫికేషన్లు అన్ని ఎన్నికలకు ముందే త్వరగా భర్తీచేయాలని బీజేపీ యువమోర్చా నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిరసనగా బుధవారం వారు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ల ద్వారా వచ్చిన డబ్బులతో ఆర్థిక ఇబ్బందులు తొలగించే ప్రయత్నంలో భాగంగానే నోటిఫికేషన్లు వేశారన్నారు. ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి


పోచంపాడ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

- రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బాల్కొండ: సీఎం కేసీఆర్ అండతో బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెండోరా మండలం పోచంపాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అదనపు తరగతి గదుల నిర్మాణానికి, ముప్కాల్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు వేడల్పు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలన్నారు. ఎంపీపీలు సుకన్య, సామ పద్మ, జెడ్పీటీసీలు తలారి గంగాధర్, బద్దం నర్సవ్వ, వైస్ ఎంపీపీలు సరస్వతి, ఆకుల చిన్న రాజన్న, సర్పంచ్‌లు మిస్బా, కొమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మామను సన్మానించిన మంత్రి..

బాల్కొండలో విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యాక్రమంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి మామ(మంత్రి సతీమణి తండ్రి) రిటైర్డ్ పీడీ ఇంద్రారెడ్డిని సన్మానించారు. అలాగే వియ్యంకుడు ఏనుగు దయానందర రెడ్డిని సన్మానించారు.


అమీనాపూర్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

వేల్పూర్: మండలంలోని అమీనాపూర్ గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే గ్రామంలో తారురోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ బీమజమున, జెడ్పీటీసీ భారతి, సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, ఎంపీటీసీ గంగామణి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించాలి



రెంజల్(బోధన్): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఇందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని ఎస్ఎంసీ కమిటీ ప్రతినిధులు సూచించారు. రెంజల్ ఆద ర్శ పాఠశాలలో బుధవారం వారు ఉపాధ్యా యులతో సమావేశమై విద్యార్థుల విద్య ప్రమాణాలపై చర్చించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

వ్యాక్సినేషన్ పరిశీలన



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో వ్యాక్సినేషన్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ బుధవారం పరిశీలించారు. ఎంఆర్‌తో పాటు ఎఫ్ఐపీవీ బూస్టర్ డోసును పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ నాగమణి, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎస్టీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఎస్టీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్ధాల నాగరాజు అన్నారు. ఈమేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీ వసతిగృహం లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్టీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.


తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అభివృద్ధి పనులు ప్రారంభం

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను బుధవారం సర్పంచ్ ఎఖార్‌పాష ప్రారంభించారు. టాయిలెట్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 8 లక్షలు మంజూరు చేయడంతో భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎంపీటీసీ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సాయిలు, హాజీఖాన్, మొయిన్, నరేష్, ప్రశాంత్, గంగాధర్, ఇమ్రాన్, కార్యదర్శి మహాబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం..

- **ఎల్లమ్మ ఆలయ కమిటీ..**

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ ఎల్లమ్మ ఆలయ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గ్రామానికి చెందిన సుంకరి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా మారంపల్లి పోశెట్టి, ఎర్రొల్ల నర్సయ్య, మెట్టు గంగారాం, మన్నె రమేష్, బోడసు సునిత, నత్తి నాగభూషన్ ఎన్నికయ్యారు. ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ కోలుకొండ చిన్నసాయిలు, ఎంపీటీసీ అన్నగౌడ్ గోదావరి ప్రవీన్‌గౌడ్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



- **రుద్రూర్ వైద్యాధికారిగా అయేషా సిద్ధిఖ్**

రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా అయేషా సిద్దిఖ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి వైద్యాధికారిగా పని చేసిన దిలీప్ కుమార్ ఉన్నత విద్య కోసం వెళ్లాడు. రాకాసిపేట్ పీహెచ్‌సీ వైద్యుడు సిద్ధిఖ్ పదోన్నతిపై ఇక్కడి వచ్చారు.

సంక్షిప్తం

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం రీన్యూ పవర్ సోలార్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ చిన్న సాయిలు, ఎస్ఎంసీ చైర్మన్ జావిద్, ఉప సర్పంచ్ సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శ్రీచైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్(ఐఎన్‌టీఎస్‌వో) ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ముత్తు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల డీజీఎం లక్ష్మణ్ రావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ నరేందర్, డీన్ సంతోష్ అభినందించారు.

యువజన ఉత్సవాల్లో..

వేల్పూర్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవ పోటీలలో వేల్పూర్ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఉపన్యాస పోటీలలో విద్యార్థులు వైష్ణవి ప్రథమ, దీప ద్వితీయస్థానం సాధించారు.

బాధిత కుటుంబాలకు చేయూత



కోటగిరి: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రూ.5వేల చొప్పున నగదును అందించారు. ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ వలియొద్దీన్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత



కోటగిరి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో స్వచ్ఛంద సంస్థ 'వికలాంగుల కళ్యాణ వేదిక' ఆధ్వర్యంలో 45రోజులుగా 30 మంది మహిళలకు ఎంబ్రాయిడరీ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చారు. బుధవారం శిక్షణ ముగియడంతో మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. సంస్థ కోఆర్డినేటర్ రమేష్, ఉపసర్పంచ్ అయేషా ఫాతిమా, ట్రైనర్ నాగమణి, బీఆర్ఎస్ కన్వీనర్ అనిల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.